# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన - 01** **23 జనవరి, 2019**

మూడవరోజు సహస్ర మహా చండీ యాగం ఉదయం 8 గంటలకు ప్రారంభమైంది. ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు దంపతులు ఇతర కుటుంబ సభ్యులు చేరుకొని సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. మొదట రాజశ్యామల మంటపానికి చేరుకొని అమ్మవారికి తొలి పూజ చేశారు. మహాకాళి, మహా సరస్వతి, మహాలక్ష్మి పూజలు నిర్వహించారు. బ్రహ్మ స్వరూపిణి మంటపంలో పూజలు చేశారు. దివ్య వేదోక్త మంత్రపుష్పం సమర్పయామి అని వేదపండితుల మంత్రోచ్చరణ జరుపుతుండగా సీఎం దంపతులు అమ్మవారికి అభిషేకం చేశారు. నవగ్రహ పూజలు నిర్వహించారు. వేద పారాయణ చతుర్వేద పారాయణం మంటపంలో ప్రార్థనలు చేశారు. సూర్య నమస్కారాలు చేశారు. సహస్ర మహా చండీ పారాయణ మంటపంలో చండీమాత పూజలు నిర్వహించారు. మహారుద్ర మంటపంలో రుద్ర హవనం, రుద్ర పారాయణ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు నాయకులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

.........................................................................................

**సిపిఆర్ఓ టు సిఎం**